


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 31 ఆగష్టు 2024 10 పేజీలు


## ఆపదలో ఉన్న వారికి

# అపర సంజీవనిగా 108

- కొవిడ్ సమయంలోనూ అత్యవసర సేవల్లో అగ్రగామిగా 108 సేవలు
- ఆసుపత్రి స్థాయి కి సమానంగా 108 అంబులెన్స్‌లు
- 24/7 అత్యవసర సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్న 108
- అత్యవసర మెడికల్ సామాగ్రి, టెక్నాలజీతో మెరుగైన వైద్యం
- సుశిక్షితులైన పారా మెడికల్ సిబ్బందితో వైద్య సేవలు




సూర్య, ధర్మపురి:

ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ఆపద్బాంధవుడిలా అపర సంజీవనిలా కాపాడే 108 వాహనం గురించి తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ప్రపంచాన్ని వనికించిన కొవిడ్ వంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా 108 సిబ్బంది విరామం ఎరుగక కుటుంబాన్ని వదిలి ప్రజలకు సేవలు అందించారు. 108 అంబులెన్స్ ద్వారా ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించిన ఘనత 108 అంబులెన్స్ లకే దక్కుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. చిన్న పిల్లల నుండి ముసలి వాళ్ళ వరకు తెలిసిన నంబర్ 108 ఆగస్టు 15-2005 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 108 అంబులెన్స్‌ను ప్రారంభించారు. నాటినుండి నేటివరకు ఎంతోమంది క్షతగాత్రులను, గర్భిణీ స్త్రీలను ఎన్నో అత్యవసర పరిస్థితిలో రోగులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాపాయం నుండి కాపాడిన ఘనత 108 అంబులెన్స్ లకే దక్కుతుంది. (మిగతా 2లో)







## నేడు రామగుండంలో పర్యటించనున్న

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సూర్య, గోదావరిఖని:

రామగుండం నియోజకవర్గంలో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన తో పాటు నూతనంగా నిర్మించబోయే పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన స్థల పరిశీలన కోసం శనివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్ రావు రామగుండం ప్రాంతంలో పర్యటించనున్నారు. ఉదయం 10:20 నిమిషాలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకున్న డిప్యూటీ సీఎం నేరుగా రామగుండం బి-థర్మల్ పవర్ స్టేషన్ ను సందర్శించి, అతనిపై మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ వద్దకు చేరుకొని, కొత్తగా నిర్మించబోయే పవర్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థల పరిశీలన చేయనున్నారు. తదుపరి గోదావరిఖని పట్టణంలో సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టబోయే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభిస్తారు. అనంతరం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.57.50 కోట్లతో వివిధ (మిగతా 2లో)

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోను రాణించాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య, ధర్మపురి:

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోనూ రాణించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన క్రీడల పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ (మిగతా 2లో)







## స్వచ్ఛత పాటిస్తూ

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

2లో

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య, చందుర్తి

# మైనింగ్ డాక్టర్ కు...37 ఏళ్ల తర్వాత సుదీర్ఘ విరామం

- సింగరేణి సంస్థలో ఏంజిటి నుండి కోల్ ఇండియా డైరెక్టర్ గా
- అంచెలంచెలుగా ఎదిగిన డా.బి.వీరారెడ్డి నేడు పదవీ విరమణ

సూర్య, సెంటినరీ కాలనీ 2లో




## ఉద్యోగ విరమణ మహోత్సవ శుభాకాంక్షలు

గత 41 సం॥లుగా విద్యా శాఖలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన

**పత్తెం శ్రీనివాస్**

గారికి ఇవే మా హృదయ పూర్వక శుభాకాంక్షలు. వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నాము.



పత్తెం శ్రీనివాస్ - సంపూర్ణ భవాని

M.sc..B.Ed..principal

తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల విద్యాలయం గ్రామం:తాటిపల్లి మండలం :మల్యాల, జిల్లా : జగిత్యాల

కుటుంబ సభ్యులు

కూతురు : ప్రత్యూష

కొడుకు : సాయి విశ్వాస్

# ఆపదలో ఉన్న వారికి అపర సంజీవనిగా 108

(మొదటి పేజీ తరువాయి)

108 అంబులెన్స్ లో ప్రాథమిక చికిత్స అందించడమే కాకుండా రోజురోజుకు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ ఎంఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ ద్వారా అంబులెన్స్ లో బిపి ఆక్సిజన్ శాతం గుండె వేగం కొట్టుకునే విధానాన్ని ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ ద్వారా నమోదు చేసే పరికరం, హృదయ సంబంధిత వ్యాధులకు సంబంధించి ఏఈడి, మధుమేహ రోగులకు సంబంధించి గ్లూకోమీటర్, ఆక్సిజన్ సదుపాయం, రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులైన వారికి ప్రత్యేక స్ట్రక్చర్, స్ప్లింట్స్, పురుగుల మందు సేవిం చిన వారికి వారికి సెక్షన్ ఆపరేటర్, లారెన్జో స్కోప్, అంబు బ్యాగ్ లు, వంటి సదుపాయాలతో పాటు అత్యవసర మందుల తో రోగికి గోల్డెన్ అవర్ లో అందాల్సిన ప్రాథమిక వైద్య చికిత్స ను సుశిక్షితులైన వైద్య సిబ్బంది చేత అంబులెన్స్ లో అందించబడి రోగి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుతారు.

**- నవజాత శిశువు నుండి వృద్ధుల వరకు**

108 అంబులెన్స్ లు నవజాత శిశువు నుండి వృద్ధుల వరకు అందించే ప్రాథమిక వైద్య చికిత్స అందిస్తారు. నవజాత శిశువుకు సంబంధించి నియోనోటల్ అంబులెన్స్ ను ప్రత్యేకంగా రూపొందించారు. ఇది జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రికి అనుబంధంగా పనిచేస్తుంది. శిశువుకు సమస్య ఉందంటే మెరుగైన వైద్యం కోసం తరలించేందుకు ప్రత్యేక వ్యవస్థ, ఆక్సిజన్ సదుపాయంతో కూడిన వైద్య సేవలను అందిస్తూ ఆసుపత్రికి తరలిస్తారు.

**- జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 12 అంబులెన్స్ లు**

సేవలందిస్తున్నాయి. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 9 లక్షల 85 వేల 417 జనాభా ఉండగా 82 వేల 118 మందికి ఒక 108 అంబులెన్స్ ఉంది. ఆగస్టు 2023 నుండి 2024 ఆగస్టు వరకు 13 వేల152 మందికి 108 అంబులెన్స్ లు సేవలు అందించారు. వీరిలో రోడ్డు ప్రమాదాల 2198 క్షత గాత్రులకు, 2068 మంది ప్రసూతి సేవలు, శ్వాస కు సంబందించి 784, హృదయ సంభందిత సేవలు 388, ఇతర సేవలు అందించారు.

**- అత్యాధునిక టెక్నాలజీ తో మరింత వేగంగా సేవలు**

108 అంబులెన్స్ లో జిపిఎస్ ఆధారిత వ్యవస్థ ద్వారా క్షతగాత్రునికి అవసరమైన సర్వీసును మరింత వేగంగా అందిస్తున్నారు. అత్యవసర వైద్య సేవలు అవసరం అనుకునేవారు 108 కి కాల్ చేయగానే జీపీఎస్ వ్యవస్థ ద్వారా సంభందిత జిల్లా లోని దగ్గరలో ఉన్న అంబులెన్స్ కు కేసును కేటాయిస్తారు. అంబులెన్సు లో ఉండే ట్యాబ్ ద్వారా బజర్ సౌండ్ రాగానే 30 సెకండ్ల లో అంబులెన్స్ ను సిబ్బంది స్టార్ట్ అవుతారు. ఘటన స్థలానికి సిబ్బంది చేరుకునే సమయం దాదాపుగా పట్టణ ప్రాంతాల్లో 9.44 సెకన్లు, గ్రామీణ ప్రాంతాల్లో 12.22 సెకన్ల లో చేరుకుంటుంది. అధునాతన వ్యవస్థ ద్వారా సంఘటన స్థలానికి దగ్గరలో ఉన్న అంబులెన్స్ కు ఆటోమేటిగ్గా కేసు నమోదు అవుతుందని అన్నారు.

**- గోల్డెన్ అవర్ కు 108 అంబులెన్స్ అత్యంత ప్రాధాన్యం**

ఏదైనా సంఘటన జరిగినప్పుడు రోగికి సంఘటన జరిగిన సమయం నుండి వైద్య చికిత్స అందించే సమయానికి మధ్యలో ఉన్న సమయాన్ని గోల్డెన్ అవర్ అంటారు. ఈ గోల్డెన్ అవర్ లో ప్రాథమికంగా వైద్య చికిత్స అందక 63 శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. గోల్డెన్ అవర్ లో 108 అంబులెన్సులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని ఆసుపత్రికి చేరుకునే లోపు ప్రాథమిక వైద్య చికిత్సను సుశిక్షితులైన వైద్య సిబ్బంది అందించి ఎంతోమంది ని ప్రాణాపాయం నుండి రక్షిస్తున్నారు. 108 అంబులెన్స్ ల్లో అత్యవసర సమయంలో గర్భిణీలకు సాధారణ ప్రసవం చేస్తూ, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులను ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ ఆసుపత్రులకు చేర్చడం, ఏ అత్యవసర సేవలైన ఆపదకాలంలో ఆపద్బాంధవునిలా అపర సంజీవినిలా సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ సేవలను ప్రజలు హర్షిస్తున్నారు.

**క్షతగాత్రులకు తక్షణమే వైద్య సేవలు**




అత్యాధునిక టెక్నాలజీ తో తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు మెరుగైన ప్రాథమిక వైద్య శిక్షణ అందిస్తూ ప్రాణాపాయ స్థితి నుండి 108 అంబులెన్సు లు రక్షిస్తున్నాయి. అత్యాధునిక వైద్య పరికరాలతో మారుతున్న కాలానికి అనుగుణంగా, సుశిక్షితులైన వైద్య సిబ్బందితో 108 అంబులెన్సు వైద్య సేవలు జిల్లా ప్రజలకు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాయి.

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎస్కే సలీం**

# మైనింగ్ డాక్టర్ కు...37 ఏళ్ల తర్వాత సుదీర్ఘ విరామం

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో పుట్టిన డా.బి.వీరారెడ్డి సింగరేణి సంస్థ లో చిన్న ఉద్యోగంలో చేరి...నేడు ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశంలోనే 352 గనులు కలిగి ఉన్న కోల్ ఇండియా సంస్థ డైరెక్టర్(టెక్నికల్) పోస్ట్ నుండి శనివారం(నేడు) పదవీ విరమణ పొందుతున్నారు.

**విద్యాభ్యాసం:-**

1986 వ సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ కి సంబంధించి కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్ లో బి-టెక్ మైనింగ్ ఇంజనీరింగ్ చేశారు. 2000వ సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ కి సంబంధించి మైన్ ప్లానింగ్ లో మాస్టర్స్ లో మాస్టర్స్, 1990వ సంవత్సరంలో ఫస్ట్ క్లాస్ మైన్ మేనేజర్స్ సర్టిఫికెట్, 2022 వ సంవత్సరంలో బొగ్గు గనుల నిబంధనల ప్రకారం 1వ తరగతి గని మేనేజర్ యొక్క సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ పూర్తి చేశారు.

**విధి నిర్వహణలో పలు కంపెనీల వివరాలు:-**

సింగరేణి సంస్థలో 09.01.1987లో ఏంజిటిగా విధులలో చేరి 31.12.2019 వరకు మేనేజర్ గా, ఏజెంట్ గా, జీఎం గా, డైరెక్టర్ గా వివిధ శాఖలలో పనిచేసారు. 01.01.2020 వ సంవత్సరం నుండి 31.08.2024 వరకు ఈస్టర్న్ కోల్ ఫీల్డ్, సెంట్రల్ కోల్ ఫీల్డ్, తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్, సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, హిందుస్థాన్ ఉర్వరక్ %డ% రసాయన్ లిమిటెడ్, కోల్ లిగ్నైట్ ఉర్జా వికాస్ ప్రైవేట్ లిమిటెడ్, సిఐఎల్ నావికర్ణియ ఉర్జా లిమిటెడ్ లో వివిధ పదవులలో విధులు కొనసాగించాడు. అలాగే సింగరేణి లో దేశంలోనే అతిపెద్ద గని అయిన అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా రూ.1236/- కోట్ల మూలధన పెట్టుబడితో అత్యధిక కెపాసిటీ గల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్‌ను భారతదేశంలోనే మొదటిసారిగా ప్రవేశపెట్టారు. అడ్రియాల లాంగ్‌వాల్‌లో 3-ఏంటిపిపఏ యొక్క ప్రణాళికాబద్ధమైన ఉత్పత్తితో



విజయవంతంగా ప్రారంభంలో ఆయన కృషి తీవ్రంగా ఉంది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రాజెక్టు, మల్లింపు నీటిపారుదల కాలువ, ప్రవాహాన్ని విజయవంతంగా పూర్తి చేయడం, ప్రాజెక్ట్ కోసం అవసరమైన భూమిని సేకరించడం లో కృషి చేశారు. గత ఇరవై ఐదు సంవత్సరాలుగా వివిధ సామర్థ్యాలలో అత్యంత మెకనైజ్ చేయబడిన భూగర్భ గనుల నిర్వహణలో విస్తృతమైన అనుభవం కలిగి ఉండటం జరిగింది. స్ట్రాటా కంట్రోల్, వెంటిలేషన్, యాంత్రీకరణలో నైపుణ్యం కలిగి ఉండటం, భారతదేశంలో అంతర్గత శిక్షణలతో పాటు యుకె, జర్మనీ, ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, చెక్ రిపబ్లిక్, పోలాండ్, చైనా వంటి వివిధ దేశాల్లో మైనింగ్ యాంత్రీకరణపై శిక్షణ తీసుకున్నారు. జర్మనీలోని బుసిరస్ వేర్ హౌస్‌ను సందర్శించారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో (ఆస్ట్రేలియా-2005) సాంకేతిక పత్రాలను అందించారు. మైనింగ్ జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిజిఎంఎస్)చే ఏర్పాటు చేయబడిన వాచ్‌డాగ్ కమిటీలో సభ్యుడుగా ఉన్నారు. అడ్రియాలాలో లాంగ్‌వాల్‌కు ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా, కింది సాంకేతికతలను పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. పంచ్ ఎంట్రీలు (ఓపెన్‌కాస్ట్ హైవాల్ నుండి భూగర్భంలోకి నేరుగా యాక్సెస్) ఆటోమేషన్ సిస్టమ్స్ (క్రమ నియంత్రణ/తక్కువ మాన్యువల్ జోక్యం కోసం), డీజిల్ రవాణా వాహనాలు (ఎఫ్ బి ఎల్ ), (వేగవంతమైన మరియు సురక్షితమైన పరికరాల రవాణా కోసం) వి ఎఫ్ డి నియంత్రిత మానవరహిత బెల్ట్ కన్వేయర్ సిస్టమ్ (సాఫ్ట్ స్టార్ట్ మరియు పవర్ కన్జర్వేషన్ కోసం), మైన్ క్రూయిజర్ (పురుషుల వేగవంతమైన రవాణా కోసం), ఎయిర్ చిల్లింగ్ ప్లాంట్ (సౌకర్యవంతమైన పర్యావరణ పరిస్థితులను సృష్టించేందుకు),11 కెవి విద్యుత్ సరఫరా, సైంటిఫిక్ ఇన్‌స్టిట్యూట్‌లు (సిఐఎంఎఫ్ఆర్, ఎన్ ఐఆర్ ఏం,సిఎస్ ఐఆర్ఓ (ఆస్ట్రేలియా) జర్మనీకి చెందిన అంతర్జాతీయ కన్సల్టెంట్‌లు మరియు అంతర్జాతీయ సరఫరాదారుల వంటి అన్ని ఏజెన్సీలతో వ్యవహరించడం ద్వారా మైనింగ్ ప్రాజెక్ట్ విజయవంతంగా ప్రారంభించబడింది.

**అందుకున్న అవార్డులు:-**

ధన్‌బాద్ లో జస్వంత్ సింగ్ గిల్ మెమోరియల్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డు (2023)ను 04.02.2024 న పొందారు.కోల్ ఇండియా ఆధ్వర్యంలో కోల్‌కతాలో 23.12.2023న ఐఏంఏంఏ ఎక్సలెన్స్ అవార్డు ను అందుకున్నారు.27.04.2024న జీవితకాల సాఫల్య పురస్కారం ఐఏంఏంఏ జాతీయ అధ్యక్షుడు ద్వారా అందుకున్నారు.కోల్ ఇండియా లిమిటెడ్ మరియు దాని అనుబంధ సంస్థలకు 24 ప్రతిష్టాత్మక అవార్డులను సాధించింది. భద్రత, పర్యావరణ నిర్వహణ, సిఎస్ఆర్, ఆవిష్కరణ మరియు కార్యాచరణ సామర్థ్యంలో శ్రేష్ఠత.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోను రాణించాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్మపురి మండల స్థాయి క్రీడలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు మండల స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రానించాలని కోరారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో అన్ని సౌకర్యాలు కల్గించేలా చర్యలు చేపడుతుందని తెలిపారు. విద్యారంగంలో ధర్మపురి ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలతో పాటు నవోదయ పాఠశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, పాఠశాల యాజమాన్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**సూర్య చందుర్తి**

వసతి గృహ సిబ్బంది స్వచ్ఛత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక షెడ్యూల్ కులాల సంక్షేమ వసతి గృహాన్ని శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వసతి గృహ ఆవరణలో ఉన్న మూత్రశాలలను వంటగదిని సామాగ్రి గదులను పరిశీలించి స్వచ్ఛత పాటిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని సీజనల్ వ్యాధుల దృష్ట్యా జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు అలాగే వసతిగృహ రికార్డులను పరిశీలించి వసతి గృహంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఆహార పదార్థాలను పరిశీలించారు అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పాఠశాల పరిసరాలను మధ్యాహ్న భోజన సరుకులను రికార్డులను పరిశీలించారు కలెక్టర్ ఉపాధ్యాయుడు అయినవేళ పాఠశాల సందర్శనలో భాగంగా తరగతి గదులకు వెళ్లి గణిత శాస్త్ర అలాగే ఆంగ్లమును విద్యార్థులకు కొన్ని అంశాలను బోధించి విద్యార్థులను నైపుణ్యతను తెలుసుకున్నారు విద్యార్థుల నైపుణ్యత పెంపొందించడంలో ఉపాధ్యాయులు కిలకపాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

## నేడు రామగుండంలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

వార్డుల్లో మంచినీటి సరఫరాకు సంబంధించిన పైప్ లైన్లు, మురుగు నీటి కాలువలు, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ మీడియన్, సిసి రోడ్లు తదితర అభివృద్ధి పనులతో పాటు 33.50 ఎల్ఎండి సామర్థ్యంతో 35 కిలోమీటర్ల వరకు భూగర్భ, మురుగునీటి కాలువ, ఐఅండ్ డి స్ట్రక్చర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆ తదుపరి పబ్లిక్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం తో పాటు మంత్రులు పాల్గొని, మధ్యాహ్నం తర్వాత చెన్నూరు నియోజకవర్గంలో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. డిప్యూటీ సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దగ్గరుండి పరిశీలించడంతోపాటు, ఏర్పాట్ల విషయంలో ఎక్కడ కూడా తప్పులు జరగకుండా అధికారులకు పలు సూచనలు చేశారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్ష ,జరిమానా

**- కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పర్స రమేష్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన (25) మంది వ్యక్తులను కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కరీంనగర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ అందులో నుండి ఒకరికి పది రోజుల జైలు శిక్ష, ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష, మొత్తం రూ, 6500/- జరిమానా విధించడం జరిగిందనీ కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పర్స రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా ఇరవై మూడు మంది వ్యక్తులకు 35,000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఇప్పటి వరకు ఈ సంవత్సరములో రెండు వందల ఇరవై ఆరు (226) మంది వ్యక్తులకు జైలు శిక్ష పడినదని, కావున మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అదేవిధంగా జైలు శిక్షకు గురి కావద్దని, జైలు శిక్ష పడిన వ్యక్తుల యొక్క లైసెన్స్ లు కూడా సస్పెండ్ చేయడానికి ఆర్టీవో కార్యాలయానికి సిపారసు చేయడం జరుగుతుందని కరీంనగర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పర్స రమేష్ తెలిపారు.

# రుణమాఫీ కాని రైతులు ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి**

**సూర్య, జమ్మికుంట రూరల్**

రుణమాఫీ కాని రైతులు ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో శుక్రవారం రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ కానీ రైతుల వివరాలు వ్యవసాయ శాఖ అధికారులు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మీ పరిశీలించి త్వరిత గతిన సర్వే పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రేషన్ కార్డు లేని వారికి సంబంధించి పంట రుణమాఫీ కోరకు సర్వే చేయడం జరుగుతున్నది. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి గ్రామాల వారీగా దరఖాస్తుల సేకరణ కోసం షెడ్యూల్ తయారు



చేశారు. శుక్రవారం సైదాబాద్ గ్రామంలో సర్వే నిర్వహించగా ఈ నెల 31న పాపయ్యపల్లి, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో, సెప్టెంబర్ 2న నాగంపేట గ్రామంలో, 3న అంకుశాపూర్, మడిపల్లి గ్రామాలలో, 5న గండ్రపల్లి, శంభునిపల్లి, తనుగుల గ్రామాలలో 6న కోరపల్లి, వెంకటేశ్వర్లపల్లి గ్రామాలలో, 9న వావిలాల, పాపక్కపల్లి గ్రామాలలో, 10న నాగారం, నగురం గ్రామాలలో, 11న విలాసాగర్ గ్రామంలో, 12న జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో సర్వే జరుగుతుందని వారు తెలిపారు. కుటుంబ సభ్యుల అందరి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, కుటుంబ సభ్యుల భూమి పట్టా పాస్ బుక్ జీరాక్స్ కాపీలు, కుటుంబ సభ్యుల బ్యాంక్ లోన్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలు, ధ్రువీకరణ పత్రాలతో పైన తెలిపిన సంబధిత తేదీల వారీగా హాజరై సమస్యను పరిష్కరించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కు ఘనంగా సన్మానం

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం మానకొండూరు నూతన వ్యవసాయ కమిటీలో డైరెక్టర్ గా నియమించబడిన మానకొండూర్ మండలం అన్నారం గ్రామనికి చెందిన బందెల మహేందర్ కు శాలువా అలాగే పూల బొకేతో తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో కొంపెల్లి శాంతికుమార్, బందెల రమేష్, రామగిరి సంతోష్, రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు

## పల్లెల్లో మళ్లీ ఎన్నికల సందడి?

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో గ్రామ పంచాయతీలో పాలన అస్తవ్యస్తంగా మారుతుంది. దాదా పు ఏడు నెలల నుంచి ఈ పరిస్థితి కొనసాగుతుంది ఇటీవల ప్రభుత్వం కొత్త గ్రామపం చాయతీలను ఏర్పాటు చేస్తుంది కానీ ఈ కొత్త పంచాయతీల వ్యవస్థ పూర్తిగా ఇంకా ఒక కొలిక్కి రాలేదు. కాంగ్రెస్ అధికారుల మధ్య సమన్వయం కుదరడం లేదు కాంగ్రెసు మా ప్రభుత్వం కాబట్టి మేము చెప్పినట్లే వినాలి అని మొండికేసి కొత్త గ్రామ పంచాయతీలు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నది. కానీ అధికారులు కొన్ని గ్రామాల్లో గొడవలు జరగడం వల్ల ఏం చేయాలో తెలియక అధికారులు తల పట్టుకుంటున్నారు. ఇటీవలే ఉన్నంత అధికారులతో సమీక్ష నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల జాబితా సిద్ధం చేయాలని సూచించారు దీంతో అధికారులు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఓటర్ జాబితాను తెప్పించుకున్నారు దాని ప్రకారం పంచాయతీల వారీగా ఓటర్ జాబితా సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారని మరోవైపు పంచాయతీ రిజిస్ట్రేషన్ పాతవే కొనసాగించే ఆలోచనలు సీఎం ఉన్నారని. విశ్వనీ వర్గాల ద్వారా తెలిసింది. శంకరపట్నం మండల పరిధిలోని ఒక మూడు గ్రామపంచాయతీలు కొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. గద్దపాక, అంబేద్కర్ నగర్ గూడాటి పల్లె, నల్ల వెంకయ్య పల్లె, గ్రామాలను విభజించనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

## వావిలాలలో ఆయుష్ యునాని వృద్ధాప్య వైద్య శిబిరం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని వావిలాలలో ప్రభుత్వ యునాని వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ ప్రభుత్వం 50 వయసు పై బడిన వృద్దులకు వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రక్తపోటు, మధుమేహం, షుగర్, కీళ్ల నొప్పులు, నడుమునొప్పి, అర్శ మొలలు గల రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ షబానా అజీజ్, ఫార్మాసిస్ట్ పావని, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఎస్ఎన్ఓ సంపత్, ఏఎన్ఎం రమ, వావిలాల స్పెషల్ ఆఫీసర్ నవీన్, వావిలాల ఖాదీ సూపరిండెంట్ శ్రీనివాస్, మేనేజర్స్ సతీష్, సంతోష్, గ్రామ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్ పర్సన్ కోసం మంత్రి పొన్నం కు వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పదవి కోసం తనకు అవకాశం ఇవ్వాలని రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు వినతి పత్రం అందజేసినట్లు హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల తెలిపారు. హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పదవి మహిళలకు కేటాయించాలని, తాను కాంగ్రెస్ పార్టీ లో దశాబ్దాలుగా పనిచేశానని, పార్టీ అభివృద్ధికి తాను చేసిన కృషిని గుర్తించి తనకు అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు.

## బిఆర్ఎస్ నేత అనిల్ వివాహానికి హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



బిఆర్ఎస్ నాయకుడు పోతరవేని అనిల్ కుమార్ - తిరుమేశ ల వివాహ కార్యక్రమం శుక్రవారం హుజురాబాద్ సాయి రూప ఫంక్షన్ హాల్ లో జరగగా హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, ఊఠరవేణి రాజకొంరమ్మ, నాయకులు గందే శ్రీనివాస్, ఎండి. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేటలో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కిష్టంపేట గ్రామంలోని దళిత కాలనీలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం జరిగింది. దీనికి రెవెన్యూ పరిశీలకుడు నర్సయ్య, ఎంపీఓ సురేందర్, గ్రామ కార్యదర్శి తో పాటు అంబేద్కర్ సంఘం నేతలు పాల్గొనగా రెవెన్యూ పరిశీలకుడు నర్సయ్య, ఎంపీఓ లు కాలనీ వాసులతో దేవాలయాల్లో ప్రవేశ నిరాకరణ, హోటళ్ల లో రెండు గ్లాస్ ల పద్ధతి, కులం పేరుతో దూషించడం లాంటి వాటిపై చర్చించగా ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. కాగా దళిత కాలనీలో జరిగిన సివిల్ రైట్స్ డే కు మండలంలోని అన్ని విభాగాల మండల స్థాయి అధికారులు పాల్గొనాలని మండల తహసీల్దార్ ప్రకటన జారీ చేసిన రెవెన్యూ, మండల పరిషత్ అధికారి హాజరు కాగా మిగతా శాఖల అధికారులు గైర్హజరయ్యారు.

## పర్యావరణం కోసం మట్టి వినాయకులు ప్రతిష్టించాలి

**సూర్య, హుజురాబాద్**



రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో పర్యావరణ హితమైన మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హిందువులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి వేడుకలను పర్యావరణానికి హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కాకుండా మట్టితో చేసిన గణపతులను పూజించాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ తో చేసిన విగ్రహాల వలన నీటిలో ఉండే చాలా రకాల ప్రాణులకు హాని కలుగుతుందని, కాబట్టి మట్టితో చేసిన వినాయకులను పూజించి నీటిలో నిమజ్జనం చేయాలని కోరారు. ఈ వినాయక చవితి ఉత్సవాలను అందరం పర్యావరణ హితంగా జరుపుకోవాలని, సనాతన ధర్మంలో ప్రకృతిని పూజించే సంస్కృతి మనదని అన్నారు. కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు కలిగే పద్ధతులను పక్కన పెట్టి, పర్యావరణహిత గణపతులకు ప్రాధాన్యతమివ్వాలి కోరారు. మండపాలలో కూడా పర్యావరణ హితమైన మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన అన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు దాసారపు రాధాకృష్ణ తండ్రి రాజవీరు గత ఐదు రోజుల క్రితం గుండెపోటు తో మరణించగా, తమ గ్రామ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం పాత్రికేయుని ఇంటికి చేరుకుని దివంగత రాజవీరు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో ఆయన మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నీల కుమార్, మాజీ ఉప సర్పంచ్ భాను చందర్, బిఆర్ఎస్ నేతలు తాళ్ళపల్లి మహేష్, ఒరెం మధు, చైతన్య, పున్నంతో పాటు తదితరులు ఉన్నారు.

## రెండో రోజు కొనసాగిన మండల క్రీడోత్సవాలు

**సూర్య, హుజురాబాద్**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడోత్సవాలు శుక్రవారం రెండో రోజు కొనసాగాయి. రెండో రోజు క్రీడల్లో భాగంగా కబడ్డీ క్రీడలు 14,17 వయసు లోపు బాల, బాలికలకు నిర్వహించారు. మొత్తం 48 కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. పోటీల ప్రారంభానికి క్రీడాకారులు కొలిపాక శ్రీనివాస్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ హాజరైనట్లు మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య తెలిపారు. ఈ క్రీడల్లో పిఈటిలు భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, అనిల్, రేణుక, సత్యం, ఎడ్వర్డ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటర్ల శ్రమదానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటర్స్ కళాశాల ఆవరణలో శుక్రవారం శ్రమ దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శనిగారపు రజిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గొబ్బెట తిరుపతి, ఎన్ఎస్ఎస్ కో - ఆర్డినేటర్ పోతిరెడ్డి హరీష్, గట్టు కోమల, తాళ్లపల్లి అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ సినిమాను వెంటనే బ్యాన్ చేయాలి

**సూర్య, కరీంనగర్ టౌన్**



ఎంపి కంగనా రనౌత్ దర్శకత్వం వహించి నిర్మించిన ఎమర్జెన్సీ సినిమా సిక్కుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి సర్దార్ దన్నసింగ్ ఆధ్వర్యంలో ఏసిపి నరేందర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా దన్నసింగ్ మాట్లాడుతూ ఈ సినిమాలో సిక్కుల చరిత్రను తప్పుగా చూపించడమే కాకుండా సిక్కులను తీవ్రవాదులుగా , విభజన వాదులుగా చూపించారని అనేక సిక్కు వ్యతిరేక దృశ్యాలు ఉన్నాయని వెంటనే ఈ సినిమా బ్యాన్ చేయాల్సిందిగా ఏసిపీని కోరామని అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్,కిషన్ సింగ్,అమేర్,జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



నిజమైన అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతున్నదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.చొప్పదండి మున్సి పల్ పరిధిలోని ఒకటవ వార్డులో 3 లక్షల రూపాయలతో నిర్మించే డ్రైనేజి పనులను ప్రారంభించడంతో పాటు మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన 12 లక్షల విలువ గల మినరల్ వాటర్ ప్లాంట్ స్థానిక నాయకులతో కలిసి చొప్పదండి మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దాదాపు 57 లక్షల రూపాయల విలువ గల 247 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందించేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, వైస్ చైర్మన్ విజయలక్ష్మి,తహశీల్దార్ నవీన్ కుమార్ , మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ రాజేందర్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గుంటి స్వరూప,కౌన్సిలర్ లు కొట్టె అశోక్, పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, పురం రాజేశం,మునిగాల సుధాకర్ గౌడ్,సంబోజీ సునీల్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# మహిళా శక్తి యూనిట్ల పరిశీలన

సూర్య జగిత్యాల

జగిత్యాల రూరల్ మండలం హైదర్ పల్లి గ్రామానికి చెందిన స్వశక్తి సభ్యురాలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టి స్టాల్ మిల్క్ కేంద్రాన్ని జిల్లా ఐకేపీ ఎపిడి చరణ్ దాస్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాల సభ్యులకు జీవనోపాధి కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల ఆర్థికాభివృద్ధి కోసం మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా వివిధ రకాల యూనిట్లను నెలకొల్పేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి పర్యవేక్షణ తో వివిధ బ్యాంకుల ద్వారా బ్యాంక్ లింకేజీ,వ్యక్తిగత రుణాలు, పి.యం.ఎఫ్.యం.ఇ,



స్త్రీనిధి తదితర రుణాల ద్వారా సభ్యులకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇలా మహిళ ద్వారా క్యాంటీన్లు,ఆహార ఉత్పత్తి కేంద్రాలు,పాల కేంద్రాలు, ఎంటర్ పెన్యూర్ యూనిట్లు,నాటు కోళ్ల ఫారాలు,నాటు కోళ్ల పెంపకం, హెూం ఫుడ్,చేపల ఔట్లెట్ యూనిట్,ఈవెంట్ మేనేజ్మెంట్ ఇలా 12 రకాల యూనిట్ల ను నెలకొల్పేందుకు ఐకేపీ సిబ్బంది తో ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. గ్రామాల్లో కూడా మంచి అధాయాభివృద్ధి కి దోహద పడే యూనిట్ల ను నెలకొల్పడానికి మహిళలు ముందుకు రావాలని అన్నారు. అంతకుముందు లక్ష్మీపూర్, మోతె,దరూర్,హస్నాబాద్ తదితర గ్రామాల్లో మహిళా శక్తి ద్వారా పాడి గేదెల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, క్యాంటీన్ ల ఏర్పాట్ల గూర్చి ఆశక్తి గల సభ్యులతో మాట్లాడి యునుట్ల ఏర్పటు గూర్చి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే డి సి సి బ్రాంచి మేనేజర్ మహ్మద్ మొయిజ్ పాషా,జిల్లా డిపియం వెంకటేష్, ఎపియం వి.గంగాధర్,సి.సి.లు శ్రీనివాస్,గంగారాం,మరియా,మండల సమాఖ్య అధ్యక్షురాలు సత్తవ్వ,గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు నగరాణి,స్త్రీనిధి సిబ్బంది రాణి, సభ్యురాలు భవాని, పలువురు వి.ఓ.ఎ.లు ఉన్నారు.

## రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సభ్యత్వాలు పెంచాలి

### - బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రావణి

సూర్య,రాయికల్



రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామాన పార్టీ సభ్యత్వాలు పెంచాలని బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు.భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ,మండల పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి సభ్యత్వం తీసుకొని,వికసిత భారత్ లో పాలుపంచుకోవాలని ఆమె అన్నారు.బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కార్యశాల కార్యక్రమంలో పాల్గొని ప్రతి నాయకులు,కార్యకర్త ప్రతి బూత్ లో 200 మంది సభ్యత్వం చేయించాలన్నారు.సభ్యత నమోదు కోసం 8800002024 నెంబర్ కి మిస్ కాల్ ఇవ్వడం ద్వారా ప్రాథమిక సభ్యత్వ నమోదును కార్డును ఆన్లైన్ ద్వారా పొందవచ్చు అని,రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు,ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయడం ద్వారా రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారు అవుతామని ఆమె నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,రాయికల్ మండలం ప్రధాన కార్యదర్శిలు ఆకుల మహేష్,తీపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యంరెడ్డి,రాష్ట్ర కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మంగళారపు లక్ష్మీనారాయణ, కుర్మా మల్లారెడ్డి,సీనియర్ నాయకులు మచ్చ నారాయణ,శివనీతి రమ్య,పట్టణ,మండల పదాధికారులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం

### - భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్

సూర్య మల్యాల .



జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం అని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. మల్యాల మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం నీరజ అధ్యక్షతన మహిళల రక్షణ-మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బేతాళ స్వామి ఆలయశిఖర ప్రతిష్ఠ మహెూత్సవంలో పాల్గొన్న జువ్వాడి సోదరులు

సూర్య -కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని యెకీన్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బేతాళ స్వామి ఆలయా శిఖర ప్రతిష్ఠ మహెూత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం శిఖర ప్రతిష్టాపన మహెూత్సవంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు లు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని జువ్వాడి బ్రదర్స్ కు అందజేశారు. అనంతరం భక్తుల విన్నపం మేరకు ( ఎస్.డి.ఎఫ్) నిధులతో ఆలయ ప్రాంగణంలో బోర్ వేయించడం జరిగింది. అట్టి బోర్ ను జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, బద్ది మురళి, ఆడెపు మధు, బన్న రాజేష్, కళ్లెం శంకర్ రెడ్డి,జాగిలం భాస్కర్ ,ఉరుమడ్ల వెంకటి, మ్యాదరి లక్ష్మణ్ ,రాస భూమయ్య, బద్ది నరసయ్య, కాశిరెడ్డి వెంకట్రెడ్డి, సేనాపతి రాజు, పుటుకపు నరసారెడ్డి, కాయితి రంజిత్, అంబటి కర్ణాకర్, అనిల్,యెకీన్ పూర్ వార్డ్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి

సూర్య,రాయికల్

రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని గదులను పర్యవేక్షించి,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులు,ఉపన్యాసకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కళాశాలకు సక్రమంగా హాజరై,విద్యను అభ్యసించి,అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. కళాశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం కళాశాలలో మొక్కను నాటారు. కాగా జిల్లా అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారి కళాశాలకు రావడంతో జిల్లా విద్యాధికారిని ఉపన్యాసకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్, ఉపన్యాసకులు పి.మనోహర్ రెడ్డి,చౌడారపు శ్రీనివాస్,రాజమౌళి, దేవేందర్,రాజేంద్రప్రసాద్,రవీందర్,రహీం,రాజేశ్వర్, గంగారెడ్డి, శ్రీనివాస్, గంగాధర్,రాజగోపాల్, రజిత,ఉషారాణి,సిద్ధికి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## నీట మునిగిన వెంకటాద్రి నగర్ బ్రిడ్జి

### - నిలిచిపోయిన రాకపోకలు

సూర్య జగిత్యాల



జగిత్యాల పట్టణంలోని గోవిందపల్లి - వెంకటాద్రి నగర్ ను కలిపే లో లెవెల్ వంతెన శుక్రవారం నీట మునిగింది. గత రాత్రి కురిసిన భారీ వర్షం వల్ల వరద నీరు పెద్ద ఎత్తున కాల్వలోకి రావడంతో వంతెన నీట మునిగింది. దీంతో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. వ్యక్తిగత అత్యవసర పరిస్థితుల కారణంగా సాహసం చేసి కొందరు జెసిబి సహాయంతో వంతెన దాటారు. చిన్న చిన్న వర్షానికి వంతెన నీట మునగడంతో ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తమ పరిస్థితి ఏమిటని కాలనీ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాయాజాలంతో ఇల్లు కొనుగోలు చేసిన యజమానులు తరచు వంతెన నీట మునగడంతో వెంకటాద్రి నగర్ కాలనీలో నివసించేందుకు జంకుతున్నారు. ఇదిలా ఉంటే భారీగా వరద నీరు వంతెన మీద నుండి ప్రవహించడంతో వివిధ కాలనీలకు చెందిన ప్రజలు ఉదయం నుండే వరద నీరును వీక్షించేందుకు వంతెన వద్ద పెద్ద ఎత్తున తరలిరావడంతో వెంకటాద్రి నగర్ వంతెన పరిసర ప్రాంతం పర్యాటక శోభను సంతరించుకుంది. నీట మునిగిన బ్రిడ్జి ప్రాంతాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పరిశీలించారు.

## శ్రీ లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

సూర్య జగిత్యాల టౌన్



జగిత్యాల పట్టణంలోని శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆలయ 62వ వార్షిక ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జగిత్యాల ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన దేవాలయం లోకమాత పోచమ్మ దేవాలయమని, యావత్ సమాజం సుఖ, శాంతులతో ఆయూరారోగ్యలతో కొనసాగే విదంగా గాజుల పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని, జగిత్యాల పట్టణ ప్రజానీకానికి అందరికీ కూడా సుఖ శాంతులు కలిగే విదంగా లోకమాత ఆశీర్వచనాలు అందరికీ ఉండాలని కోరుతున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ములస్తపు లలిత, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న లక్ష్మణ్ కుమార్

సూర్య ధర్మపురి

ఇటీవల పునః ప్రారంభించిన సంస్కృతాంధ్ర కలశాలను శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలశాలలో కొనసాగుతున్న పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం మైనార్టీ వెల్ఫేర్ సొసైటి కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురికి ఎమ్మెల్యే గా, ప్రభుత్వ విప్ గా ఈ హెూదాలో ఉన్నానంటే అది మీ అందరి సహకారం వల్లనే అన్నారు. మైనార్టీ సోదరులకు సంబందించిన మైనార్టీ వెల్ఫేర్ సొసైటి కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనార్టీ సోదరులకు ఎటువంటి ఇబ్బందులూ ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అవసరం ఉన్న తప్పకుండా అందిస్తామన్నారు. త్వరలోనే ధర్మపురిలో అన్ని వర్గాల పిల్లల హాస్టల్ కొరకు ఒక ఇంటిగ్రేటడ్ వసతి గృహాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, పట్టణ అధ్యక్షులు రాజేష్, నాయకులు రఫీయొ ద్దీన్, సముఖ్, మైనార్టీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా గట్టి బందోబస్తు

**-రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**
తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శనివారం రామగుండం ప్రాంతంలో, మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం ప్రాంతంలో చేపట్టిన భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పెద్దపల్లి డీసీపీ చేతన తో కలసి పరిశీలించారు. కమీషనరేట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ గ్రౌండ్, శంకుస్థాపన చేసే ప్రాంతాలు, కార్నర్ మీటింగ్ కు సంబంధించిన సభ వేదికను సందర్శించి భద్రత



పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై పోలీసు, ఆయా శాఖల అధికారులతో చర్చించి డిప్యూటీ సీఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిప్యూటీ సీఎం, ఇతర మంత్రుల పర్యటన సందర్భంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు సీపీ తెలిపారు. సభకు వచ్చే వాహనాల ద్వారా సాధారణ వాహనదారులకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా చూడాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సీపీ వెంట కమిషనరేట్ అడిషనల్ డీసీపీ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సురేంద్ర తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

**సూర్య శంకరపట్నం**



మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేశవపట్నం, కరీంపేట్, ఇప్పలపల్లి, అంబాల్ పూర్, తదితర గ్రామాల విద్యార్థులు మోడల్ స్కూల్ కు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామాల నుండి కేశవపట్నం పోవాలి అంటే కాలినడకన ఐదు కిలోమీటర్లు దూరంగా ఉన్న మోడల్ స్కూల్ కు పోవాల్సి వస్తుంది. వర్షాలు పడితే రోడ్డంతా బురదమయంగా ఉంటుంది. రోడ్డు సౌకర్యం కూడా కరువైంది. ప్రజా ప్రతినిధులు ఈ సమస్య పట్ల శ్రద్ధ చూపించడం లేదు గత ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు చేసింది విద్యార్థులకు కనీసం బస్సు సౌకర్యం కల్పించలేక పోయింది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు. మహిళలకు ఫ్రీ బస్ నడిపిస్తున్నటువంటి ప్రభుత్వం విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించలేకపోయింది ఆర్టీసీ శాఖ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థి విద్యార్థినీలు కోరుతున్నారు. లేనియెడల పాఠశాల తరగతులు బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు హెచ్చరించారు.

## ప్రారంభమైన ఎస్జిఫ్ క్రీడల ఎంపిక పోటీలు

**సూర్య, చొప్పదండి**



లజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి మైదానంలో చొప్పదండి మండల స్థాయి ఎస్జిఫ్ (స్కూల్ గేమ్ ఫెడరేషన్) కబడ్డీ ,ఖోఖో, వాలీబాల్ అండర్ 14, అండర్ 17 విభాగంలో బాలురకు జరిగిన క్రీడలఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయని మండల ఎస్జిఎఫ్ సెక్రెటరీ కొమురోజు కృష్ణ తెలిపారు.శుక్రవారం ఎంపిక పోటీలను ప్రారంభించిన జడ్పీహెచ్ఎస్ బాలురు పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కే. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు ఆటల్లో రాణించాలని ముఖ్యంగా ఎస్జిఫ్ క్రీడలలో పాల్గొని జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలురు చొప్పదండి ,జడ్పిహెచ్ఎస్ చొప్పదండి బాలికలు, జడ్పిహెచ్ఎస్ ఆర్నకొండ, మరియు జెడ్పిహెచ్ఎస్ రాగంపేట్, జెడ్పిహెచ్ఎస్ గుమ్ల పూర్ ,రుక్మాపూర్ మోడల్ స్కూల్ ,రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ,సిద్ధార్థ స్కూల్ వీణాదరి స్కూల్స్ కు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు ఎంపిక పోటీలో పాల్గొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు ఎం. చంద్రశేఖర్, ఎస్. రాజ్ కుమార్, బి. రాజ్ కుమార్, ఆస్మా, స్వప్న, ఎం.విక్రమ్,ఎం. వంశీ, సతీష్, మహేష్, రాజు, జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల బాలుర ఉపాధ్యాయులు జలపతి, వీరేందర్, ఎండి జలీల్ పాల్గొన్నారు.

## సింగిల్ విండో కార్యాలయాన్ని సందర్శించిన సీఐ వెంకటేశ్వర్లు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ పరపతి సంఘం లిమిటెడ్ కార్యాలయాన్ని శుక్రవారం రోజున చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణాల అవకతవకలకు పాల్పడిన చందుర్తి సొసైటీ సీఈఓ గంగారెడ్డి పై రాజన్న సిరిసిల్ల జిల్లా సొసైటీ కార్యదర్శి అరుణ్ జ్యోతి విచారణ చేపట్టి అవకతవకలకు పాల్పడిన గంగారెడ్డి రైతుల నుండి 32 లక్షల 34 వేల రూపాయలు వసూలు చేసి సొసైటీలో జమ చేయకుండా అక్రమాలకు పాల్పడినగంగారెడ్డి పై కార్యదర్శి ఇచ్చిన నివేదిక పై విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో చందుర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన సనుగుల సింగిల్ విండో సీఈవో శ్రీ వర్ధన్ చందుర్తి సింగిల్ విండో సిబ్బంది బాధిత రైతులు ఉన్నారు.



## అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలి

**సూర్య శంకరపట్నం**

అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో మన తెలంగాణ క్రీడాకారులు రాణించాలని. మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. శంకరపట్నం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నాడు మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులను ఉత్సాహ పరిచేందుకు కబడ్డీ, వాలీబాల్, తదితర క్రీడా పోటీల్లో పాల్గొని ఆడారు. క్రీడలు విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి దోహదపడతాయని ఆయన తెలిపారు. క్రీడ పాఠశాలలో అన్ని సౌకర్యాలు త్వరలో కల్పిస్తామని ఆయన తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని కోచులను నియమిస్తామని, ఆయన అన్నారు. ఒకరికి కంటే ఒకరు పోటీపడి ఆటల్లో రాణించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు ఆడే అందుకు ప్రాథమిక దశ నుండే అలవాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అందుకు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ పనులు సరే వేగంగా నడుస్తున్నాయని ఆయన వివరించారు. సొంత కాళ్లపై నిలదొక్కుకునేందుకు. సిల్క్ యూనివర్సిటీ ప్రారంభించడం జరిగిందని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ బత్తుల భాస్కర్, ఎండిఓ, గోల్కొండ కృష్ణ ప్రసాద్, హుజురాబాద్ సిఐ పులి వెంకట్, ఎస్సై కొత్తపల్లి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని అన్ని స్కూల్ హెచ్ఎంలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు గొప్ప గోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు మొలుగురి సదానందం, ఎస్సీ సెల్ మైనార్టీ సెల్ బిసి సెల్, నాయకులు విలేజ్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలో ని నిజామాబాద్ గ్రామంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్ళపల్లి ప్రభాకర్ స్థానిక నాయకులతో కలిసి లబ్దిదారులకు శుక్రవారం చెక్కులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నిజామాబాద్ గ్రామానికి చెందిన శివరాత్రి శేఖర్, పుల్లూరి శ్రీనివాస్ లు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది,సీఎం సహాయనిధి కి దరఖాస్తు చేసుకొనగా శేఖర్ 22 వేల 500,శ్రీనివాస్ కు 43 వేల 500 చెక్కులు మంజూరు కాగా పంపిణీచేశామన్నారు.మండలంలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందిన నిరుపేదలు సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే ఆర్థిక భరోసా ను సద్వినియోగ పరుచుకోవాలన్నారు.ఇట్టి చెక్కులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ రెడ్డి కి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లంబ రాజు, ముత్యాలశ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తాళ్ళపల్లి రాజయ్య గౌడ్, బంటు రాజేందర్, దుర్గం చిరంజీవి గౌడ్, ఎర రాజిరెడ్డి,ఇస్మాయిల్, వంగపెల్లి మధు, మనోహర్, లంబ రవి, వెలిశాల లక్ష్మీ రాజం, నర్సయ్య, కుంటయ్య ,ముష్ణం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్య దశలో పౌష్టికాహారమైన ఆహారం అందించాలి.

**- మండల స్పెషల్ ఆఫీసర్ నాగార్జున**

**సూర్య శంకరపట్నం**



బాల్య దశలో పౌష్టికారమైన, పరిశుభ్రంగా ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ నాగార్జున తెలిపారు. శంకరపట్నం మండల పరిధిలోని అంబాల్ పూర్ గ్రామంలో శుక్రవారం సభ లో అంగన్వాడి కేంద్రంలో టీచర్ జింక సుభద్ర అధ్యక్షతన సమావేశం జరిగింది.నాగార్జున మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పిల్లలకు అక్షరాభ్యాసం, నిర్వహించారు. పిల్ల ల చదువు ఆరోగ్యాలను యోగ క్షేమాలను టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ సూపర్వైజర్ అంబటి స్రవంతి, హెచ్ ఎస్ సరోజన, హెల్త్ అసిస్టెంట్ సర్వోత్తమ్, ఏఎన్ఎం కనకలక్ష్మి, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు దాసారపు రాధాకృష్ణ తండ్రి రాజవీరు గత ఐదు రోజుల క్రితం గుండెపోటు తో మరణించగా, తమ గ్రామ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం పాత్రికేయుని ఇంటికి చేరుకుని దివంగత రాజవీరు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులతో ఆయన మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నీల కుమార్, మాజీ ఉప సర్పంచ్ భాను చందర్, బిఆర్ఎస్ నేతలు తాళ్ళపల్లి మహేష్, ఓరెం మధు, చైతన్య, పున్నంతో పాటు ఉన్నారు.

## పంట రుణమాఫీ పట్ల రైతులు ఆందోళన చెందవద్దు.

**- జిల్లా వ్యవసాయ అధికారిని బి. వాణి**

**సూర్య,రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పంట రుణమాఫీ పట్ల రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారిని బి.వాణి అన్నారు. రాయికల్ వ్యవసాయ కేంద్రంలో పంట రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరణ సర్వే కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని,ఎవరు ఈ విషయంలో సందేహించాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు.రెండు లక్షల వరకు రుణమాఫీ కానీ రైతులు తమ యొక్క పూర్తి వివరాలను తెలియజేస్తూ,మండల వ్యవసాయ అధికారికి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె రైతులకు సూచించారు. వీరి వెంట ఏవో ముక్తేశ్వర్, ఏఈవోలు నరేష్,పద్మావతి,సృజన,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణ రవీంద్ర రోడ్డు కాలనీకి చెందిన సబీనా బేగం అనారోగ్య సమస్య వలన అత్యవసర చికిత్స అవసర ఉన్న విషయం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి రాగానే ఈ విషయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు తెలుపగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆస్పత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా కోరుతూ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని సబీనా బేగం కుటుంబ సభ్యులైన పీర్ మమ్మద్ కు అందజేయడం జరిగింది. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరుకు కృషిచేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సబినా బేగం కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డీలర్ల నోటిఫికేషన్ విడుదల

**సూర్య ముస్తాబాద్**

మండలములోని ఖాళీ గా ఉన్న డీలర్ స్థానాల భర్తీ ప్రక్రియ మొదలైంది.ముస్తాబాద్ మండలములో ఖాళీగా వున్న వివరాలు ఇలా ఉన్నాయి. ముస్తాబాద్1పోతూగల్ 2 గూడూరు 1సేవాలల్ తండ,నమాపూర్,వెంకట్రావు పల్లె లో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.దినికి దరఖాస్తు చేయడం కోసం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అభ్యర్థి కి సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వాలని తహశీల్దార్ సురేష్ అన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి కలెక్టర్ అభినందన

**-జాతీయ పురస్కారానికి ఎంపికైన తాడూరి సంపత్ కుమార్ - విద్యార్థులను ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దిన దమ్మన్నపేట భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు**

**-మిషన్- 100 పేరిట ప్రత్యేక కార్యక్రమం -జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్వీకరించనున్న అవార్డు**

**-రాష్ట్రం నుంచి ఇద్దరు ఎంపిక కాగా, వారిలో ఒకరు జిల్లా ఉపాధ్యాయులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

విద్యార్థులే సొంతంగా వివిధ ఆవిష్కరణలు రూపొందించేలా తీర్చిదిద్దుతున్న జిల్లా ఉపాధ్యాయుడికి అత్యున్నత పురస్కారం దక్కనుంది. మిషన్ 100 అనే కార్యక్రమాన్ని చేపట్టి ఎందరో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందేలా సిద్ధం చేసిన దమ్మన్నపేట భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్ ప్రతిష్టాత్మక రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయ్యారు. ఆయనను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డుకు రాష్ట్రం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపిక కాగా వారిలో ఒకరు రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంపత్ కుమార్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల సమయంలోనే కాకుండా అదనపు సమయంలో కూడా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ పిల్లల్లో భాష, గణిత నైపుణ్యాలను పెంపొందించేలా కృషి చేయాలని, ప్రభుత్వం కేటాయించిన సెలవులను వీలైనంత తక్కువగా వినియోగించుకోని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి



అకింతభావంతో పనిచేయాలని పిలుపు ఇచ్చారు.

**-మిషన్- 100 అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టి**

కనీసము 100 మంది గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఆవిష్కర్తలుగా చేయాలనే సదుద్దేశంతో మిషన్- 100 అనే కార్యక్రమాన్ని సంపత్ కుమార్ కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు 53 మంది విద్యార్థులను ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దారు. ఇందులో 8 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి, 16 మంది జాతీయస్థాయి బహుమతులు గెలుచుకున్నారు.

**-ఇవీ ఆవిష్కరణలు..**

సంపత్ కుమార్ సారధ్యంలో విద్యార్థులు గైడ్ వెల్డర్లు కు ఉపయోగపడే హెల్మెట్ అనే ఆవిష్కరణ, జపాన్ దేశంలో నిర్వహించిన అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనందున రాష్ట్రపతి, ప్రధానమంత్రి వీరిని అభినందించారు. ఇద్దరు విద్యార్థులు చేసిన ఆవిష్కరణలు 2021, 2023 సంవత్సరంలో హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నాయి. అలాగే సంపత్ కుమార్ గైడ్ చేసిన ఆవిష్కరణలు వరుసగా నాలుగు సార్లు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కు ఎంపికయ్యాయి. వీరి మార్గదర్శనం లో విద్యార్థులు చేసిన ఆవిష్కరణలు ఇండియా లో నిర్వహించే అన్ని వైజ్ఞానిక ప్రదర్శనల్లో జాతీయ స్థాయికి ఎంపికవడము విశేషం. విద్యార్థుల కొరకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న సంపత్ కుమార్ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని రాష్ట్రపతి చేతులమీదుగా సెప్టెంబర్ 5వ తేదీన అందజేయనున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంపత్ కుమార్ జాతీయ పురస్కారానికి ఎంపిక అవడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా విద్యాధికారి ఎ. రమేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా డీజేలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవు.

**-నిబంధనలు విరుద్ధంగా డీ.జే నడుపుతూ పోలీస్ విధులను అడ్డుకున్న ముగ్గురిపై కేసు నమోదు.**

**-పోలీస్ విధులకు ఆటంకం కలిగించినా , ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసినా ఉపేక్షించేది లేదు. -సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



అనుమతులు లేకుండా డీజే లో నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు.సిరిసిల్ల పరిధిలోని పెద్దూర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నిబంధనలకు విరుద్ధంగా డిజేను ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన ముగ్గురు పై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఆయన తెలిపారు. పెద్దూరులోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద పెద్ద శబ్దంతో డీజే ఏర్పాటు చేశారని డయల్ 100 కాల్ రాగా అక్కడికి వెళ్లిన బ్లూ కోల్ట్ సిబ్బంది చేరుకొని డి.జే ఆపమని కోరారన్నారు. అయినప్పటికీ పోలీసుల ఆదేశాలు లెక్కచేయకుండా డీజే కొనసాగించిన దొంతరవేణి నవీన్,దొంతర వేణి మల్లేష్, దొంతర వేణి రంజిత్ అనే వ్యక్తులు పోలీస్ విధులకు ఆటంకం కలిగించడమే కాక డయల్100 ట్యాబ్ కూడా ధ్వంసం చేశారని డిఎస్పీ తెలిపారు. సంఘటనపై బ్లూ కోల్ట్ సిబ్బంది పిర్యాదు మేరకు డి.జే సీజ్ చేసి, నవీన్, మల్లేష్, రంజిత్ లపై కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ వెల్లడించారు.

**-సిరిసిల్ల ప్రజలకు విజ్ఞప్తి.**

సిరిసిల్ల పోలీస్ డివిజన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించినా, రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలను పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించినా డి.జే యజమానులతో పాటు నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు.గతంలో బైండోవర్ అయిన వ్యక్తులు మళ్లీ డి.జే లు నడుపుతూ రోడ్లపై అనవసరంగా న్యూసెన్స్ చేస్తే తహసిల్దారు ముందు బైండోవర్ చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు.

# బైండోవర్ చేసిన తీరు మారని వ్యక్తులకు జరిమానా

**-సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ.**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసినప్పటికీ తీరు మారని ముగ్గురికి ఎమ్మార్వో జరిమానా విధించగా, మరొకరిపై అరెస్ట్ వారెంట్ జారీ చేసినట్లు సిరిసిల్ల సిఐ కె కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన లింగంపల్లి అనిల్ (28) మానేరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతుండగా పట్టుకొని సిరిసిల్ల ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసినప్పటికీ తిరిగి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతుండడంతో సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.దీనిపై ఎమ్మార్వో 15వేల రూపాయలు నిందితునికి జరిమాన విధించినట్లు ఆయన వెల్లడించారు. సిరిసిల్ల పట్టణం సుందరయ్య నగర్ కు చెందిన బల్వీర్ సింగ్(42), చంద్రంపేట చెందిన సంపంగి మల్లవ్వ(53) అనే నిందితులు అనుమతులు లేకుండా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారని గతంలో ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు. కానీ నిందితులు తమ తీరు మార్చుకోక తిరిగి బెల్టు షాపులు నిర్వహిస్తుండడంతో బైండోవర్ అతిక్రమించి నందుకు సిరిసిల్ల ఎమ్మార్వో 20వేల రూపాయల వంతున జరిమానా విధించినట్లు సీఐ వివరిం చారు. సిరిసిల్ల పట్టణం సంజీవయ్య నగర్ కు చెందిన తుమ్మల శివ కుమార్ (21) అనే యువకుడు శాంతి భద్రత లకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించడంతో గతంలో



ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశామని, ఆయనా తీరు మారక పోవడంతో ఎమ్మార్వో అరెస్ట్ వారెంట్ జారీ చేశారని సిరిసిల్ల సిఐ కృష్ణ తన ప్రకటనలో వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ శాంతి భద్రత లకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తు గా బైండోవర్ చేయటం జరుగుతుందని, బైండోవర్ చేసినప్పుడు తహసీల్దార్ నిర్దేశించిన గడువు లోగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అలాంటివారు వ్యక్తులు షూరిటీ మొత్తం లేదా జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. కావున ప్రజలెవరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఉండాలని,ఏదైనా చట్ట పరమైన సమస్య ఉంటే పోలీస్ వారిని సంప్రదించాలని ఆయన కోరారు.



# భోజన కార్మికుల సమస్యలపై సమ్మె నోటీస్

**సూర్య బోయినపల్లి..**

బోయినపల్లి మండల విద్యాధికారి కి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 9 10 తేదీలలో జరిగే సమ్మె పై నోటీసు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరై మిడ్ డే మీల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పదివేల రూపాయల జీతాన్ని ఇస్తానని ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవాలని ప్రతినెల 5వ తారీఖు లోపు బిల్లులు జీతాలు చెల్లించాలని గత 23 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన భోజనము వండి పెడుతున్నాము .మాకు అరకొర జీతాలతో ఎంతో ఇబ్బందులతో కిరాణా షాపులలో లక్షల కొద్ది అప్పులు చేసి డబ్బులు ఇవ్వక నెలల తరబడి ఆగవలసి వస్తుంది ప్రభుత్వాలు మారుతున్నాయి. మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతభత్యాలు పెంచడం లేదు 3000 జీతం సాధించడం 15 సంవత్సరాలు పట్టింది. 15 సంవత్సరాల పోరాట ఫలితంగానే 3,000 రూపాయలు జీతాన్ని సాధించుకోవడం జరిగింది కానీ ఎన్నికల్లో ప్రభుత్వాలు ప్రభుత్వ స్కూల్లో నాణ్యమైన భోజనం ఇవ్వాలని కలెక్టర్లు ఎమ్మెల్యేలు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు మధ్యాహ్న భోజన కార్మికులను ఒత్తిడి చేస్తున్నారు . ప్రభుత్వాలపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదు ప్రభుత్వాలు సరియైన జీతాలు సంవత్సరంకు ఒకసారి మెస్చార్జీలు నాణ్యమైన తిండి అందివ్వగలం అరాకురా నిధులతో నాణ్యమైన తిండి అందించాలంటే చాలా భారమైన పరిస్థితి ఉంది, ప్రభుత్వాలు అధికారులు గమనించాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించారు ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నాం .ఈ కార్యక్రమంలో నడిబొట్టు లక్ష్మి, నరసయ్య ,బి కొమురయ్య, లావణ్య, ఐలవ ,కొమరవ్వ, నరసవ్వ ,రాజవ్వ ,భారతవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ మాస పూజలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాజ రాజేశ్వర దేవి (నాయకమ్మ) దేవాలయం లో శ్రావణ మాస చివరి శుక్రవారం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో వచ్చి పూజలు చేశారు. నిర్వాహకులు భక్తుల కోసం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కూర సురేష్, జిల్లా అధ్యక్షుడు బొప్పా దేవయ్య, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు లక్ష్మణ్, వెంకట స్వామి గౌడ్, గంద్యాడపు రాజు, మీసం రాజాం, బండారి బాలరెడ్డి, గంట శ్రీనివాస్, రాజశేకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద లింగాపూర్ పాటిమీది హనుమాండ్ల గుడి లో విగ్రహాల ప్రతిష్ట.

**- మాజీ సర్పంచ్ "జితేందర్" కృషితో నే పునర్నిర్మాణం**

**సూర్య.ఇల్లంతకుంట.**

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోపాటీమీది హనుమండ్ల గుడిపున నిర్మాణంలో భాగంగా నవగ్రహా విగ్రహాలు ప్రతిష్ట కార్యక్రమాన్ని 10మంది పురోహితులతో ప్రత్యేక పూజలు,హెూమం నిర్వహించారు.తాజా మాజీ సర్పంచ్ గోడిసేల జితేందర్ గౌడ్ ఆలయ పున నిర్మాణం లో ముందుండి,పలువురి చందదారుల సహాకారంతో అంగరంగ వైభవంగా శుక్రవారం పండుగ వాతారణంలో కొనసాగాయి.మాజీ సర్పంచ్ గొడిశేల జితెందర్ గౌడ్ ను గ్రామస్థులు అభినందించారు.అదే విదంగా గుడి నిర్మాణంకొరకు సహాయ సహాకారాలు అందించిన చందా దారులను జితేందర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళ భక్తులుపాల్గొన్నారు.





# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య - మానకొండూర్ :**

రైతులకు అన్నీ విధాలా సేవలను అందించడానికి వ్యవసాయ మార్కెట్ కమిటీలు అండగా నిలవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండలంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్ , వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. మానకొండూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులకు శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ జెండా మోసి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు.అవకాశం రాని నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా ఆందోళన పడవద్దని, రాబోయే రోజుల్లో ఇతర నామినేటెడ్ పదవులు,



స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు వస్తాయని తెలిపారు. రైతుల సమస్యలపై అవగాహన ఉన్న వారికి ఈ పదవులు కల్పించినట్లు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమ కోసం పనిచేస్తూ వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎవరు చేయని విధంగా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. అర్హులైన వారందరికీ రుణమాఫీ మాఫీ చేస్తుందని, ఎవరు కూడా ఆధైర్య పడవద్దు కోరారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు మర్రి ఓదెలు, ఉపాధ్యక్షులు రామిడి తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమని మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ గా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,మానకొండూరు శాసనసభ్యులు డా, కవ్వంపల్లి సత్యనారాయణకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ వంతు కృషి చేయడంతోపాటు మార్కెట్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, సెక్రటరీ శ్రావణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు,పాకాల వందన, సాయిరి దేవయ్య, టేకుమల్ల అంజయ్య, చలిగంటి ఓదెలు, మాతంగి సహదేవ్, దాసరి శ్రీనివాస్, బందెల మహేందర్, రావుల రవి, అర్థిదారులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, గాజుల వెంకటేశ్వర్లు, జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ నుంచి అక్రమంగా తన పేరును తొలగించారంటూ ఓ మహిళ ఆవేదన

**- న్యాయం చేయాలంటూ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన**

**- ఇప్పుడు ఏమి చేయలేము అంటూ మళ్ళీ పేరు నమోదు చేసుకోవాలని అధికారుల సూచన - తప్పు చేసిన అధికారులను శిక్షించాలి**

**సూర్య - మానకొండూర్ :**



రేషన్ కార్డు జాబితా నుండి అక్రమంగా తన పేరును తొలగించారంటూ ఓ మహిళ ఆవేదన చెంది మానకొండూర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసింది. బాకారపు అనిత మీడియా తో మాట్లాడుతూ మానకొండూర్ మండలం శంషాబాద్ గ్రామానికి చెందిన బాకారపు రమేశ్ – అనితకు 2018లో వివాహం అయినట్లు తెలిపారు. వారికి ఓ కూతురు ఉందన్నారు. భార్యభర్తల మధ్య గొడవలు జరగడంతో ఆమె కూతురితో కలిసి పుట్టింటికి వెళ్లింది. కాగా రేషన్ కార్డులో అనిత పేరు తొలగించాలని అనిత పేరుమీద ఆమె భర్త రమేష్ తహశీల్దార్ ఆఫీసులో వినతిపత్రం ఇచ్చాడు. అప్పుడు ఉన్న నయాబ్ తహశీల్దార్ అజ్మత్ నవాజ్ తో పాటు రెవెన్యూ సిబ్బంది ఆమె పేరును దరఖాస్తు పై ఎలాంటి విచారణ చేయకుండా ఏకపక్షంగా తన పేరును రేషన్ కార్డు జాబితా నుండి 2024 జనవరి నెలలో తొలగించారని ఆమె ఆవేదన చెందారు. రేషన్ కార్డులో తన కూతురి పేరు నమోదు చేయడానికి వచ్చిన అనితకు ఈ విషయం తెలియగా అధికారుల ను ప్రశ్నించింది. అధికారులు మేము ఇప్పుడు చేసేదేమీ లేదని గతంలో పనిచేసిన నయాబ్ తహశీల్దార్ బదిలీపై వెళ్లారని ఇప్పుడు మేము చేసేదిఏమి లేదంటూ మళ్లీ రేషన్ కార్డులో నమోదు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని ఆమెకు సూచించారని ఆమె ఆవేదన చెందింది.తన పేరిట దరఖాస్తు పెట్టి మోసం చేసిన తన భర్త తోపాటు రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు...

# శిథిల వ్యవస్థలో ఉన్న గదులను తొలగించాలి అడిశనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు గ్రామంలో శుక్రవారం జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగ ప్రాధమిక పాఠశాల ను సందర్శించి సానిటేషన్ చెయ్యాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. పాటశాల లో ఉన్న శిథిలమైన భవనములను పరిశీలించి విద్యార్థులకు ఇబ్బందీ కాకుండా భద్రత పరంగా నిబంధనల ప్రకారం శిథిల వ్యవస్థలో ఉన్న గదులను తొలగించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతి కార్యాలయం లో అంగన్ వాడి టీచర్లకు బిఎల్ వో ల విధులు,ఓటరు మార్జింగ్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడివో స్వరూప, గ్రామ పంచాయతి కార్యదర్శి వల్లాల వెంకటేశ్వర్లు, అంగన్ వాడి టీచర్లు, గ్రామ పంచాయతి సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# గైర్హాజరైన వైద్యులపై కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య ధర్మపురి**

విష జ్వరాలు విజృంభిస్తున్న పరిస్థితులలో గైర్హాజరైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హెచ్చరించారు. ధర్మపురి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యుల హాజరు పట్టికను పరిశీలించి గైర్హాజరైన వైద్యుల వివరాలు సేకరించి వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్ విభాగాలను పరిశీలించి అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్లను వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల పనితీరు బాగుందా, వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తర్వాత డ్రగ్ స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి రిజిస్టర్ ప్రకారం మందులు స్టాక్ నిల్వలను సరిచూశారు. జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులందరూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మదు సుధన్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమియుద్దిన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, ఆర్ఎంఒ డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా డైలీ ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా.

**-చట్ట విరుద్ధంగా అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చర్యలు తప్పవు.**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనుమతులు లేకుండా డైలీ ఫైనాన్స్ నిర్వహిస్తు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ డైలీ ఫైనాన్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేస్తూ డైలీ ఫైనాన్స్ వ్యాపారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్పీ వెల్లడించారు. అప్పులకు అధిక వడ్డీలు చెల్లించలేక, పేద ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చట్ట విరుద్ధంగా,అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ప్రజలు ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని, ప్రభుత్వ అనుమతి లేకపోయినా అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో సమాచారం అందించాలని కోరారు. అక్రమ వడ్డీ వ్యాపారులపై సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు.

**సూర్య గంభీరావుపేట**



ద్విచక్ర వాహనం అదుపుతప్పిన ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన గంభీరావుపేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం సింగరాయపల్లి గ్రామానికి చెందిన చెందిన చిట్టిగారి దేవేందర్ గౌడ్ (28) శుక్రవారం గంభీరావుపేట మండలం శ్రీ గాధ గ్రామానికి అత్తగారింటికి వెళ్లి తిరిగి వస్తుండగా నర్మాల మానేరు ప్రాజెక్టు సమిపాన ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయాల పాలయ్యడు.. ఈ ప్రమాదంలో దేవేందర్ గౌడ్ ముఖం, కాళ్లు చేతులతో పాటు తలకు బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు స్థానికులు గమనించి 108 అంబులెన్స్ లో కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతుల జీవితాలతో రాజకీయాలు వద్దు

**- మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్**

**సూర్య - మానకొండూర్**

రైతుల జీవితాలతో రాజకీయాలు వద్దని రాష్ట్రంలోని రైతుల కష్టాలు తీర్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ అనేక ప్రాజెక్టులు నిర్మించారాని మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మేడిగడ్డ దగ్గర పుష్కలంగా నీరు గోదావరిలో కలుస్తుంది అన్నారు.నీళ్లు ఎక్కడ ఉన్నాయో అక్కడ ప్రాజెక్టులు కట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు.మేడిగడ్డ తో సంబంధం లేకుండా కన్నేపల్లి పంప్ హౌస్ ద్వారా నీరు తీసుకవచ్చి ఎల్ఎండి,మిడ్ మానెరు కు నీరు ఇవ్వచ్చు కానీ ప్రాజెక్ట్ లోకి నీరు వస్తె కేసీఆర్ కట్టిన ప్రాజెక్ట్,మోటార్ల ద్వారా నీరు వస్తున్నాయని రైతులు అంటుకుంటారని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందిన్నారు.రైతులతో రాజకీయాలు చేయవద్దని వినోద్ కుమార్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.కాంగ్రెస్ ఎంపీలు డిల్లీలో ఉండి నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులతో మాట్లాడాలి అనుమతులు తీసుకొని మీరు మిడ్ మానేర్, ఎల్ఎండి లకు తరలించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చేయాలని ఆయన అన్నారు. ఎంపీలు అంటే ఢిల్లీలో ఉండాలని రాష్ట్రంలో ఉండడం కాదని విమర్శించారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు,మాజీ మేయర్ రవీందర్ సింగ్, చల్ల హరి శంకర్, కేతిరి దేవేందర్ రెడ్డి, జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఊటూర్ సొసైటీ అధ్యక్షులు ముద్దసాని ప్రదీప్ రెడ్డి,మాజీ సర్పంచ్ దేవ సతీష్ రెడ్డి,రామంచ గోపాల్ రెడ్డి, మర్రి కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లకు తీపి కబురు

## -2364 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణకు ఆమోదం -వీరిలో 243 మంది మహిళలు

## -త్వరలోనే ఉత్తర్వుల జారీ -సీఎండీ నూనావత్ బలరామ్ వెల్లడి

**సూర్య, సెంటినరీ కాలనీ 03 :** సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ నూనావత్ బలరామ్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్(పర్సనల్)కు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు 1వ, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థ లో చేరిన వారికి తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది.



**క్రమశిక్షణతో పనిచేయాలి:-**

**-సీఎండీ ఎన్.బలరామ్ నాయక్**

సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నట్లు... ఈ నేపథ్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ సూచించారు. ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని, కానీ సింగరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్యూటీలకు గైర్హాజరు కావొద్దని, సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కంపెనీ ఆధ్వర్యంలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని.. అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అ=%రి%న్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కంపెనీ వ్యాప్తంగా కార్పోరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం-1 ఏరియాలో 563 మంది, రామగుండం-2 ఏరియాలో 50 మంది, రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లిలో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**-వృత్తి విద్య కోర్సుల ప్రారంభోత్సవం**

**-ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ**



**సూర్య, సెంటినరీ కాలనీ** మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆర్జీ-2 జీఎం ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం రోజు 8వ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ నందు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్సుల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. సంస్థ చైర్మన్ %ౌ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆధ్వర్యంలో ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల మరియు పరిసర ప్రాంతాల అభ్యున్నతి కోసం ఎన్నో నిధులు వెచ్చించి ఖర్చు చేస్తుందనీ, సింగరేణి వ్యాప్తంగా నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని వారు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ గారు అన్నారు ఈ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్ %ౌ% అధికార ప్రతినిధి) జి.రాజేంద్ర ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కో-ఆర్డినేటర్ బి.దేవరెడ్డి మరియు 8 ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులు రుణమాఫీ కి దరఖాస్తు చేసుకోవాలి.

**సూర్య, సెంటినరీ కాలనీ**

అర్హులైన ప్రతి రైతు రుణమాఫీకి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ గ్రామ పంచాయతీ వద్ద రుణమాఫీ కానీ రైతుల కుటుంబాల సమగ్ర వివరాలు సేకరించడం అయింది. రుణమాఫీ కానీ రైతులు దిగులు చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. ముఖ్యంగా రైతులు పూర్తి వివరాలను వ్యవసాయ అధికారికి విస్తీర్ణ అధికారులకు సమర్పించాలని కోరారు. అలాగే శుక్రవారం కమాన్ పూర్ గ్రామం నుండి 80 దరఖాస్తులు వచ్చినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనూష తో పాటు రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ నివేదిత కి సత్కారం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం కి నూతనంగా వచ్చిన డాక్టర్ నివేదిత కి కాంగ్రెస్ పార్టీ పక్షాన నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి తిరుమలేష్, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్, వినయ్, చందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య మంథని**



మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ను ప్రధానోపాధ్యాయురాలు, ఏఐ కోఆర్డినేటర్ సుమలత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ దొంతుల కుమార్ తో ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. అనంతరం ఏ ఐ కోఆర్డినేటర్ సుమలత మాట్లాడుతూ అనేక కారణాల చేత పాఠశాల మానివేసిన విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగస్తులు, అంగన్వాడీలు, వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పదవ తరగతి మరియు ఒకే సంవత్సరంలో ఇంటర్ విద్యను పూర్తి చేసుకోవచ్చని ఈ సర్టిఫికెట్ అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కలిగి ఉంటుందని తెలియజేశారు వివరాలకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మంథని ఫోన్ నెంబర్ 99 59526990 లో సంప్రదించాలని కోరారు .

## పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షునిగా భీమని రవీందర్.

**హర్షం వ్యక్తం చేసిన మండల పద్మశాలి సంఘం నాయకులు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షునిగా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన భీమని రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, గురువారం గోదావరిఖనిలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో పద్మ బ్రాహ్మణ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో భీమని రవీందర్ ను జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర సభ్యులు బూర్ల గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన భీమని రవీందర్ మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్లగణపతి, నూతి అంబదాసు,పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం సభ్యులు పాల్గొన్నారు. పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షునిగా భీమని రవీందర్ ఎన్నిక పట్ల మండల పద్మశాలి కులస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య మల్లాపూర్**



ఈత చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన గీతా కార్మికుడు కత్తి నరేష్ వృత్తి రీత్యా ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి జారీ పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం కోరుట్లలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కుడి కాలుకు తీవ్రమైన గాయమైనట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగు రామాగౌడ్, పొన్నం రాములు బాధితుడిని శుక్రవారం పరామర్శించారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

## శ్రీ సాయిరామ దేవాలయ హుండీ లెక్కింపు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో శుక్రవారం హుండీలను విప్పి లెక్కించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే. కాంతారెడ్డి తెలిపారు. ఆలయంలోని మహా మండపంలో లెక్కింపు నిర్వహించగా ఈ లెక్కింపులో 509 726(ఐదు లక్షల తొమ్మిది వేల ఏడు వందల 26 రూపాయలు) మిశ్రమ వెండి కిలో 600 గ్రాములు, మిశ్రమ బంగారం 28 గ్రాములు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు రాజమౌళి సాయిబాబా సేవ భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమములో వైద్య పరీక్షలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రం సమీపంలోని గుట్ట రాజేశ్వరస్వామి ఆలయ0వద్ద గల శ్రీ శివ గాయత్రి వృద్ధాశ్రమములో శుక్రవారం వృద్ధులకు రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. వైద్యులు ఆశ్రమానికి చేరుకుని అందులోని వృద్ధుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మందులు అందించి పలు సూచనలు చేశారు. వృద్ధులు వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ చంద్రమౌళి సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషన్స్ శ్రీనివాస్, నాగలింగం, ఆశ్రమ నిర్వాహకులు కాలగిరి బాపురెడ్డి, డాక్టర్ చంద్రమౌళి, ఎలిమిల్ల సత్తయ్య, రంగు రాజయ్య, కళాశ్రీ గుండేటి రాజు, మేనేజర్ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల వారీగా ఓటర్ జాబితా మార్పులు

**సూర్య పెగడపల్లి**



గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా వార్డుల వారీగా ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేస్తున్నట్లు ఎంపీడీవో ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ అధికారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామాల వారిగా ఓటర్ జాబితా ఉండగా వాటిని గ్రామాల్లోని వార్డుల వారీగా చేరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా పరిషత్ సిబ్బంది నేరెళ్ల తిరుపతి ప్రవీణ్ రావు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాపై ఇంత కక్ష ఎందుకు...ప్రజలకు సేవలందిస్తునందుకా?

**-మా జీవనోపాధిని దెబ్బతీయొద్దు**

**-రాష్ట్ర సర్కార్ కు ఆర్ఎంపి, పీఎంపీ ల వినతి**

**సూర్య, సెంటినరీ కాలనీ 08 :**

మాపై ఇంత కక్ష ఎందుకు...ప్రజలకు సేవలందిస్తునందుకా? అని ఆర్ఎంపి, పీఎంపీ ల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సెంటినరీ కాలనీ లో మంథని డివిజన్ కి చెందిన కమాన్పూర్, రామగిరి, ముత్తారం మండలాలకు చెందిన ఆర్ఎంపిలు సమావేశమయ్యారు. అనేక సంవత్సరాలుగా ఆర్ఎంపీ, పీఎంపీల వృత్తిలో కొనసాగుతూ.. ప్రజలకు ఆపద, అనారోగ్యం సమయాల్లో ప్రథమ చికిత్సలు అందిస్తున్నామన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న మాపై దాడులు నిర్వహిస్తూ వృత్తి కొనసాగించకుండా చర్యలు తీసుకోవడం సరైనది కాదని, ఇది మా జీవనోపాధిని దెబ్బతీయడమేనన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా ఈ వృత్తిని కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ఉండడం జరుగుతుందన్నారు. అనూహ్య రీతిలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న మా వృత్తిని రూపు మాపే విధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెంటనే దాడులు నిలిపి వేయాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీల మంథని డివిజన్ అధ్యక్షులు చారి, ప్రధాన కార్యదర్శి పైడయ్య,మండల శాఖ అధ్యక్షులు బొద్దుల జగన్(రామగిరి), కొలిపాక శంకర్(కమాన్ పూర్), రవి(మంథని), సదానందం(ముత్తారం)లతో భారీగా ఆర్ఎంపి, పీఎంపీలు పాల్గొన్నారు.



# కరీంనగర్ పట్టణ పరిధిలో భారీ వాహనాల రాకపోకలపై పరిమితులు - ఆంక్షలు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి - సెప్టెంబర్ 01వ తేదీ నుండి ఆంక్షలు అమలులోకి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గూడ్స్ మరియు ఇతర భారీ వాహనాలు ట్రాఫిక్ ప్రవాహానికి తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని మరియు సాధారణ ట్రాఫిక్ సమయాల్లో ఇతర రహదారి వినియోగదారులకు కూడా ప్రమాదాన్ని కలిగిస్తున్నాయని, కరీంనగర్ నగరంలో పెద్ద సంఖ్యలో పాఠశాలలు, కళాశాలలు, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, ఇతర సంస్థలు ఉన్నందున సాధారణ ట్రాఫిక్ సమయాల్లో వాహనాల రాకపోకలు, పాదచారుల రాకపోకలు చాలా ఎక్కువగా ఉంటాయని అందువలన ప్రజల భద్రత, సౌలభ్యం దృష్ట్యా అటువంటి సమయాల్లో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కరీం నగర్ కమిషనరేట్‌లో అన్ని కోణాల్లో విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్నందున దానికి ఫలితంగా వాహనాల సంఖ్యా, ప్రజల రాకపోకలు భారీగా పెరిగాయి. కమిషనరేట్ పరిధిలో వాణిజ్య కార్యకలాపాలు, నివాస ప్రాంతాలు, పారిశ్రామిక కార్యకలాపాలు, విద్యా రంగం, ఉపాధి రంగం మొదలైన వాటిలో పెద్ద ఎత్తున వృద్ధి కనిపిం చడం వల్ల రోడ్ నెట్‌వర్క్, ఇతర ట్రాఫిక్ మౌలిక సదుపా యాలపై ఒత్తిడి కూడా పెరిగిందన్నారు. గూడ్స్/ట్రాన్స్‌పోర్ట్ వాహనాల రాకపోకల ఫలితంగా ట్రాఫిక్, రోడ్డు భద్రతా సిబ్బందికి ట్రాఫిక్‌ను నియంత్రించడం, రహదారి భద్రత కోసం చేపట్టే చర్యలను అమలు చేయడం భారీ సవాలుగా మారిందన్నారు. కొన్ని రహదారులపై ట్రాఫిక్ రద్దీ, భారీ వాహనాల నిలుపుదల కారణంగా కరీంనగర్‌లోని వివిధ రహదారులపై అనేక ప్రమాదాలు నమోదవు తుండటం కారణంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని గతంలోనే రెగ్యులేటరీ ఉత్తర్వులు జారీ చేశామని పేర్కొన్నారు. పరిస్థితిని ఇంకా మెరుగుపరచడానికి మరియు గత నోటిఫికే షన్‌లు/ఆర్డర్‌లలో వున్న లోటు పాట్లు, ప్రస్తుత పరిస్థితుల అన ుకూలంగా ట్రాఫిక్ నియం



తించడానికి ఇతర శాఖల అధి కారులు, సంబంధిత వాటాద ారులతో తగిన చర్చలు, సంప్రది ంపుల చేశామని ప్రస్తుత పరిస్థి తులను పరిగణనలోకి తీసుకొని, ప్రజల భద్రత మరియు ట్రాఫిక్ నిర్వహణ దృష్ట్యా, కొన్ని పరి మితులు విధించాల్సిన అవసరం ఉందని పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు. కమిషన రేట్ పరిధిలో వివిధ రహదారులపై , వివిధ రకాల నిర్దిష్ట వాహనాలకు ఇవ్వబడిన పరిమి తులు. లా &ఆర్డర్/ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ పీక్ అవర్స్ అనగా ఉదయం 08.00 గంటల నుండి రాత్రి 10:00 గంటల మధ్య DCMలు, ఐషర్ వ్యాన్‌లు, వాటర్ ట్యాంకర్లు, RMCలు, రాకెట్ లారీలు, JCBలు, ఎర్త్ మూవర్, ట్రాక్టర్లు, భారీ మోటార్ వాహనాలు & మీడియం మోటారు వాహనాలకు పరిమితులు విధించబ డినవి. అవి ఈ క్రింద సూచించబడిన విధంగా కలవు.

### కరీంనగర్ వన్ టౌన్ మరియు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో

**అనుమతిలేని మార్గం:**

1) బద్దం ఎల్లారెడ్డి విగ్రహం నుండి పట్టణం లోపల వరకు

2) కేబుల్ వంతెన నుండి పట్టణం లోపలికి.

**అనుమతించబడిన మార్గం:**

1) బద్దం ఎల్లారెడ్డి విగ్రహం నుండి కేబుల్ వంతెన, బొమ్మకల్ ఫ్లైఓవర్ వైపు

2) ఎన్టీఆర్ విగ్రహం నుంచి సిరిసిల్ల బైపాస్ రోడ్డు మీదుగా పద్మనగర్ వరకు.

**కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో**

**అనుమతిలేని మార్గం:**

1) పద్మానగర్ జంక్షన్ నుండి పట్టణం లోపలికి

2) శాతవాహన విశ్వవిద్యాలయం నుండి పట్టణం లోపల

**అనుమతించబడిన మార్గం:**

1) పద్మానగర్ నుంచి సిరిసిల్ల బైపాస్ రోడ్డు మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు.

2) శాతవాహన విశ్వవిద్యాలయం నుండి రేకుర్తి వైపు

**కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో**

**అనుమతిలేని మార్గం:**

1) బొమ్మకల్ ఫ్లైఓవర్ పట్టణం లోపలికి

2) అపోలో రీచ్ హాస్పిటల్ నుండి పట్టణం లోపలికి

**అనుమతించబడిన మార్గం:**

1) బొమ్మకల్ ఫ్లైఓవర్ నుండి బద్దం ఎల్లారెడ్డి విగ్రహం వరకు (హైదరాబాద్ రోడ్)

2) తీగలగుట్టపల్లి నుండి గోపాల్‌పూర్ గ్రామం వరకు.

**కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో**

**అనుమతిలేని మార్గం:**

రేకుర్తి నుండి పట్టణం లోపలి వరకు

**అనుమతించబడిన మార్గం:**

రేకుర్తి నుండి శాతవాహన యూనివర్సిటీ బైపాస్ రోడ్డు వరకు

**పైన తెలిపిన పరిమితులకు మినహాయింపులు**

ఎసెన్షియల్ సర్వీస్ వాహనాలు అంటే, పెట్రోల్, డీజిల్, మిల్క్ వ్యాన్‌లు మరియు నిత్యావసర వస్తువుల వాహనాలు మొదలైనవి, %వీజఖ% పారిశుద్ధ్య సంబంధిత వాహనాలు, పాఠశాల/కాలేజీ బస్సులు మొదలైన వాటికి ఎలాంటి పరిమితులు లేవు.

2. టిప్పర్లు, డంపర్లు, లారీ, ఎర్త్ మూవర్లతో సహా C&D మెటీరియల్ రవాణా వాహనాలకు పరిమితిలు కలవు. కరీంనగర్ పట్టణ పరిధిలో ఉదయం 06 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు అనుమతించరు. (రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 06:00 గంటల వరకు అనుమతించబడుతుంది). 3. ఇంటర్-స్టేట్, ఇంటర్ సిటీ, ప్యాసింజర్ బస్సులకు పరిమితిలు కలవు: కరీంనగర్ పట్టణ పరిధిలో ఉదయం 06:00 గంటల నుంచి రాత్రి 10:00 గంటల వరకు అనుమతించరు. (రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 06:00 గంటల వరకు అనుమతించబడుతుంది).

**మినహాయింపు:**

పైన పేర్కొన్న పరిమితి TGRTC ద్వారా నిర్వహించబడే ప్రజా రవాణా వాహనాలకు మరియు ప్రభుత్వ సంస్థల ద్వారా నగరంలో నిర్వహించబడే ఇతర రాష్ట్ర RTC ఇంట్రా సిటీ బస్సు సర్వీసులకు వర్తించదు.

4. నిషేధిత వాహనాలు, నిషిద్ధ ప్రాంతాలలో లేదా నియంత్రిత సమయాలలో తప్పనిసరి పరిస్థితుల్లో తిరగవలసి వస్తే ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం నుండి స్పష్టమైన అనుమతిని పొందవలసి ఉంటుందని పేర్కొన్నారు.

**పై ఆంక్షలు 01.09.2024 నుండి అమల్లోకి వస్తాయని తెలిపారు**

పై పరిమితులను ఉల్లంఘించి పట్టుబడిన వారిపై హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, మోటార్ వెహికల్ చట్టం, ఇతర చట్టాల సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు చేపడతామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ తెలిపారు.

# ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు

## -హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్

**సూర్య శంకరపట్నం 06**

ప్రజల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం గంజాయి కేసులో అవసరమైతే పీడీ యాక్టు నమోదు చేయవలసి వస్తుందని హుజుంాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి హెచ్చరించారు. శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నాడు మత్తు పదార్థాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల కు దూరంగా ఉండాలని ఆయన చెప్పారు. చిన్నతనం నుండే మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినీలు యువకులు ఆరోగ్యంగా ఉండాలంటే దైనందిన జీవితంలో మత్తు పదార్థాలను దూరం కొట్టే విధంగా ఉండాలని ఆయన వివరించారు. మత్తు పదార్థాలు డ్రగ్స్, గంజాయి, కొక్కెన్, బీడీ, సిగరెట్, మద్యం, వాటి పట్ల దూరంగా ఉండే




విధంగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందని వివరించారు. గంజాయి డ్రగ్స్ ఇలాంటి మత్తు పదార్థాలు రవాణా చేసి, అమ్మిన, వినియోగించిన, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇలాంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి డబ్బులను కాజేస్తున్నారని చిన్నపిల్లలకు సెల్ఫోన్లను ఇవ్వకూడదని సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసిన వెంటనే 1930 కి సమాచారం అందించాలని ఎసిపి శ్రీనివాస్ జి తెలిపారు. హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ మాట్లాడుతూ అసంఘిక కార్యకలాపాల పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. గంజాయి గుట్కా గ్యాంగింగ్ పేకాట చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ బాధితులు కోల్పోయిన , హోల్డ్ చేయబడ్డ డబ్బులను త్వరగా బాధితులకు ఖాతాలో కి చేరే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై కొత్తపల్లి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీ సులు, గ్రామాల యువకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంగారంలో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో ఇంచార్జి తహసిల్దార్ గర్రెపల్లి శంకర్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఎంపీడీవో రామ్మోహన చారిలు పాల్గొని ఎస్సీ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలని, ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోకూడదని, కుల మతాల తారతమ్యం చూపరాదని సూచించారు. దళిత వాడల్లో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, గ్రామాల్లో సంపూర్ణ అక్షరాస్యత తోనే వివక్ష దూరమవుతుందన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నీలిమ, ఏవో నాగార్జున,ఆర్ ఐ ఉదయశ్రీ, పంచాయతీ కార్యదర్శి షాబొద్దీన్, కారోబార్ విట్టం సంపత్,పౌర హక్కుల దినోత్సవ ప్రత్యేక అధికారి రాజశేఖర్, అంబేద్కర్ సంఘం నాయకులు, సిబ్బంది, సహకారంతో స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## వేద విద్యా సామ్రాట్ బిరుదు అందుకున్న సత్యాచార్యులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ జగత్ మునీశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న వేద పాఠశాలలో ప్రధాన ఆచార్యుడిగా పనిచేస్తున్న గొల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ వాస్తవ్యులు తిప్పర్తి సత్య చార్యులు పలువురు అభినందించారు. వేద పాఠశాలలో ఎంతోమంది వేద విద్యార్థులకు స్మార్తం జ్యోతిష్యం నేర్పిస్తున్న వారి సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డు తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వేద విద్య సామ్రాట్ బిరుదుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ వేద పాఠశాలను నిర్వహిస్తున్న వ్యవస్థాపకులు జగత్ మహామునేశ్వర స్వామి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ రాజమౌళీశ్వర స్వాముల వారి చేతుల మీదుగా అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేద పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ వారి ప్రధాన ఆచార్యులు సత్యాచార్యులను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు.



# సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - కాల్వ శ్రీరాంపూర్ ఏఎస్ఐ నీలిమ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సైబర్ క్రైమ్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్ ఐ నీలిమ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్యాల గ్రామ ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు, గంజాయి, డ్రగ్స్, సైబర్ క్రైమ్, మైనర్ పిల్లలు వాహనాలు నడుపుట, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు గురించి ఏఎస్ఐ నీలిమ వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ గంజాయి తాగడం వలన ఆరోగ్యం చెడిపోయి చిన్నతనంలోనే ప్రాణాలు పోతాయన్నారు. చాలామంది యువత వ్యసనాలకు బానిసై ప్రాణాల పోగొట్టుకున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నామన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు. మైనరు బాలబాలికలు వాహనాలు నడపకూడదన్నారు. విద్యార్థులకు పలు కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది అశోక్, రజని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు తెగిన విద్యుత్ వైర్లు,మూగ జీవి బలి

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. సింగారావుపేట గ్రామంలో వరద నీరు ఎక్కువ రావడంతో జగిత్యాల, రాయికల్ రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది.కాగా రామాజీపేట గ్రామంలో విద్యుత్ తీగలు తెగిపడడంతో గ్రామానికి చెందిన ద్యాగ నాగరాజు కు చెందిన రూ.12,000 విలువ గల గొర్రె మృతి చెందినట్లు బాధిత పాడి రైతు తెలిపారు.స్థానికులు అప్రమత్తం కావడం తో పెను ప్రమాదం తప్పింది.కాగ బాధిత రైతు తమకు నష్ట పరిహారం అందించాలని అధికారులను కోరారు.